# నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

## BUJJAMMA WATER PROOFING

★Terrace, Bathroom, Water Tank, Wall Cracks and Leakage, Flour Leakage Epoxy Grout and we will fix all your Leakage problems and give 7 years Warranty Service in LB Nagar, Hyd. Mahesh: 9347820514.
NT-320319

## PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-320738

## TOURS & TRAVELS



★మహదేవ టూర్స్: గంగాసాగర్: 10/1 రూ. 19,000/- 7 క్షే; కాశీ యాత్ర: 08/02 రూ. 13,500/- 7 క్షే, కాశీలో 9 రాత్రులు; 28/03 నేపాల్ ముక్తినాథ్: 7 క్షే రూ. 33,000/-; 5 జ్యోతిర్లింగాల యాత్ర: 20/01 రూ. 18,500/- 7 క్షే; రాజస్థాన్ టూర్: 06/03 రూ. 26,500/- 7 క్షే; చార్ధామ్: 12/05 రూ. 40,000/- 14 క్షే; ద్వాదశ ధామముల యాత్ర: 12/05 రూ. 44,000/- 18 క్షే; సంప్ర: 9908844377.
NT-320437

## BUSINESS OFFER

★పెట్టుబడిదారులకు సువర్ణావకాశం: మా NC ప్రాఫిట్ స్టోర్‌లో రోజుకు 1,000/- నుండి 1,00,000/- వరకు పెట్టుబడికి సెక్యూరిటీ క్రింద ల్యాండ్ రిజిస్టర్ చేసి ఇవ్వబడును మరియు ప్రతిరోజూ ఆదాయం. ఆఫర్ 100 మందికే. Ph: 9491028222, 9491029222.
NT-320745

## GOLD FINANCE



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-320735

★తెలంగాణ గోల్డ్ బయ్యర్స్: తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని విడిపించాలని అనుకుంటున్నారా? మీ బంగారాన్ని అమ్మాలని అనుకుంటున్నారా? తక్షణమే నగదు. సంప్ర: Ph: 9717988253.
NT-320726

★CYAN GOLD తాకట్టులో ఉన్న బంగారాన్ని మేము విడిపించి, గ్రాముకు 5,000/- లోన్ ఇవ్వబడును లేదా అదేరోజు ఆన్‌లైన్ మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9700047444.
NT-314408

## PLOT FOR SALE



★HMDA RERA Villa Plots @ TCS, Adibatla ORR Exit No. 12 on 100 Feet Road Facing. ICICI Bank Loan Spot Reg. Mobile: 9966229196.
NT-320760

## PLOT FOR SALE

★121 గజాలు రిసార్ట్ ప్లాట్ జస్ట్ 6 లక్షలు మాత్రమే, ఓగ్లీ నియర్ వరంగల్ హైవే, గ్రేటెడ్ కమ్యూనిటీ రిసార్ట్ మెంబర్షిప్ ఫ్రీ మోర్ డిటెయిల్స్ సంప్రదించండి: 6304274859
NT-320430

★రాజా రాయ్ మ్యాంగో రిసార్ట్: ముంబై హైవే కంకోల్ Woxen యూనివర్సిటీకి దగ్గర్లో 12 ఎకరాల మ్యాంగో రిసార్ట్‌లో సెంటు 3 లక్షల 60 వేలు. 9492251448.
NT-314405

★యాదగిరిగుట్టకు 3Km. పరిధిలో and వరంగల్ హైవే బిట్టు నందు DTCP, HMDA with RERA Open ప్లాట్లు కలవు and shadnagar, Medchal, Chegunta నందు All డెవలప్‌మెంట్ కలవు. Ph: 9963617442.
NT-320359

★మల్లన్న సాగర్ తిప్పారం గ్రామం వద్ద 2 గుంటలు ఫాంల్యాండ్ అమ్మకమునకు కలదు. Per Sq.yd. @ 2,199/-. JBS నుండి 65 కి.మీ. Ph: 9392814569 / 7671834569.
NT-320331

## HMDA APPROVED

★వరంగల్ హైవే భువనగిరిలో HMDA & RERA, యాదాద్రి వంగపల్లిలో DTCP, Resorts సౌకర్యంతో Open Plots, స్పెషల్ డిస్కౌంట్, స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8464919899.
NT-320549

## LAND FOR SALE

★2, 10 గుంటలు, 1/2 ఎ, 1 ఎకరం, కందుకూరు ఫార్మాసిటీ 200 ఫీట్ల రోడ్‌కు 2nd బిట్, Amazon, 300 ఎకరాల Govt. మెడికల్ కాలేజీ, రెసిడెన్షియల్ లేఔట్ దగ్గర 10 లక్షలకే గుంట. 9502929551.
NT-320784

## వీకెండ్ కాటేజ్

★మీకు 1 గంటకు 500/- ఆదాయం వచ్చేలా సరికొత్త ఆఫర్: 12 లక్షలలో 120 గజాలలో సింగిల్ బెడ్ రూమ్‌తో వీకెండ్ కాటేజ్ నియర్ యాదగిరిగుట్ట. 6309771255.
NT-320362

## HOUSE FOR SALE



★House for Sale: 130 Sq.yds. (G+1 with Car Parking), 6 years Old Construction, South Facing, 9-9-195/1, Reddy Colony, Opp. D-Mart, Champapet, Saidabad, Hyderabad. Ground Floor Single Bedroom + Parking, 1st Floor Double Bedroom. Contact: 9849262979, 6281337434.
NT-320769

## WANTED




★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314451

## WANTED

★Urgent Req: ప్రముఖ కార్పొరేట్ కం॥లో వర్క్ చేయుటకు మార్కెటింగ్ ఆఫీసర్ (M/F) & (F) టెలికాలర్స్ కావలెను. నో టార్గెట్, ఫిక్స్‌డ్ శాలరీ + ఇన్సెంటివ్స్. Age: 18-30 yrs., Qly: 10th-డిగ్రీ. డైరెక్ట్ కంపెనీ జాబ్. సంప్ర: 7386481188.
NT-320333

★హుడా కాంప్లెక్స్ శ్రీ దుర్గా సిల్క్స్‌లో పని చేయుటకు Pattu & Fancy నందు అనుభవంగల సేల్స్ గర్ల్స్ & సేల్స్ బాయ్స్ వెంటనే కావలెను. ఆకర్షణీయమైన కమీషన్. 7207621118, 9032172699.
NT-320796

★Urgent Requirement for ITI Elec/ Diploma/B.Tech Candidates for Defence Sector Pvt. Companies and Marketing Candidates. Sal: 15K to 25K. Contact: 6305661015.
NT-320748

★Wanted Offset Printing Machine Operator at Gandhi Nagar. 9989889876 / 9848127644.
NT-320906

★Require Male Graduates / Diploma - Fresh or with one or two years of Experience for a manufacturing unit client on outsourcing basis. Please send Resume to sitaramsn@yahoo.com or Contact on: 9848277928.
NT-320903

★Urgent Requirement Female Telecallers Banking Sector in LB Nagar Location, Salary 8K to 15K. Good incentives Contact: 7207262644.
NT-36382

★సెక్యూరిటీ గార్డ్స్ M/F, ASO, X ఆర్మీ హౌస్‌కీపింగ్, సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్. జీతం: 15-35 వేలు, 8 గంటలు, 12 గంటలు. Qly: 0-డిగ్రీ. రూమ్+మీల్స్ ఫ్రీ. ఆల్ ఏరియా. Ph: 9989537007.
NT-320438

## CHANGE OF NAME

★I, ANKITA MAYANK BANSAL, R/O: 4-2-215/1/A, K.S. LANE ABIDS, NAMPALLY, HYD-500001, CHANGED MY NAME AS ANKITA NANDKISHOR AGARWAL. W/O. MAYANK AGARWAL.
NT-320289

★I, MAYANK BHARAT KUMAR AGARWAL, R/O: 4-2-215/1/A, K.S. LANE ABIDS, NAMPALLY, HYD-500001, CHANGED MY NAME AS MAYANK AGARWAL S/O: BHARAT KUMAR BANSAL.
NT-320289

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం)
ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9182777819

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

# కండ్లల్లో కారం కొట్టి..సుత్తితో దాడి చేసి

- వివాహేతర సంబంధంతో హత్య..
- పోలీసుల అదుపులో నిందితురాలు

కుత్బుల్లాపూర్, నవంబర్ 19: వివాహేతర సంబంధం పచ్చటి సంసారంలో చిచ్చు పెట్టింది. భర్త స్నేహితుడితో ఆమె గుట్టుచప్పుడు కాకుండా వివాహేతర సంబంధం సాగించింది. విషయం తెలుసుకున్న భర్త ఆమెను దూరం పెట్టాడు. ప్రియుడి వద్దకు వెళ్లితే.. కాదు పొమ్మన్నాడు. తీవ్ర మనస్తాపానికి గురైన ఆ మహిళ సైకోగా మారింది. భర్త నుంచి తనను దూరం చేయడానికి కారణమైన ప్రియుడిని హత మార్చేందుకు ప్రణాళిక రూపొందించింది. ప్రియుడి కండ్లల్లో కారం కొట్టింది. ఆపై తలపై సుత్తెతో దాడి చేసి హత్య చేసింది. చివరకు కటకటాల పాలైంది. పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి జరిగిన ఈ దారుణ హత్య ఉదంతం బయటపడింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. సుభాష్‌నగర్ డివిజన్ భాగ్యలక్ష్మి కాలనీకి చెందిన కైలాష్ చౌదరి (38), ఉరారం స్నేహితులు. వీరిద్దరు కలిసి సుభాష్ నగర్‌లో కొన్నేండ్ల కిందట శ్రీ దుర్గామార్కెటింగ్ (ఎలక్ట్రానిక్) వ్యాపారం పెట్టారు. ఉరారం భార్య సీతాదేవి, కైలాష్ చౌదరి మధ్య వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ విషయం ఉరారానికి తెలియడంతో.. భార్యను దూరం పెట్టాడు. కైలాష్ చౌదరి కూడా తన తప్పును కప్పిపుచ్చుకునే క్రమంలో ఆమెపై భర్తకు లేనిపోని మాటలు చెప్పి వారిద్దరి మధ్య మరింత దూరం పెంచాడు. కైలాష్ చౌదరి కూడా ఆమెను దూరం పెట్టాడు. భర్త, ప్రియుడి ప్రవర్తనతో మనస్తాపానికి గురైన ఆమె సైకోగా మారింది. శనివారం సాయంత్రం శ్రీదుర్గా మార్కెటింగ్‌లోని నాల్గో అంతస్తులో ఉన్న కైలాష్ చౌదరి వద్దకు వెళ్లింది. తన వెంట తీసుకెళ్లిన కారంపొడి అతడి కళ్లల్లో చల్లింది. ఆపై సుత్తెతో తలపై దాడి చేసి హత్య చేసింది. ఆ తర్వాత పోలీసుల ఎదుట లొంగిపోయింది. కైలాష్ చౌదరీ భార్య సుశీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పొలిటికల్ ప్రచారానికి క్రికెట్ ఫీవర్

సిటీబ్యూరో, నవంబర్ 19(నమస్తే తెలంగాణ) : అసలే ఆదివారం.. అందులో ఎలక్షన్ మూడ్.. అంతకు మించి గుజరాత్ వేదికగా జరిగిన వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్.. ఇంకేముంది.. నగరవాసులను టీవీలకు అతుక్కుపోయేలా చేసింది. దీంతో నగరంలో ఉదయం 10 గంటలకే మొదలయ్యే ఎన్నిక ప్రచార హడావుడి ఒక్కసారిగా బోసి పోయింది. హోరెత్తించే పార్టీ ప్రచార రథాల్లో కదలికలు లేవు. కార్యకర్తల ఇంటింటి ప్రచారాలు లేకుండా కాలనీలు, గల్లీలు వెలవెలబోయాయి. మధ్యాహ్నం 12 గంటల నుంచి నగరంలో రోడ్లపై జనాల తాకిడి తగ్గిపోయింది. వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ కావడంతో పార్టీల అభ్యర్థులు కూడా ప్రచారానికి కంటే... జనాల ఇష్టానికి ప్రాధాన్యతనిస్తూ కొన్ని చోట్ల ప్రత్యేకంగా స్క్రీన్లు ఏర్పాటు చేశారు. కార్యకర్తలు మ్యాచ్‌ను ఆస్వాదించే విధంగా ఏర్పాట్లు చేశారు. ఇలా మొత్తానికి వాడీవేడిగా సాగుతున్న ఎలక్షన్ ప్రచారానికి వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ నేపథ్యంలో ఆదివారం ఒక్క రోజు తాత్కాలికంగా బ్రేకు పడినట్టయింది.

## జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవం



సిటీబ్యూరో, నవంబర్ 19(నమస్తే తెలంగాణ): గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్ఠాన్, సిద్ధార్థ యోగా విద్యాలయం రామచంద్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐఐసీటీలో జరిగిన ఈ వేడుకలను ముఖ్య అతిథిగా హాజరైన ఐఐసీటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. భారతీయ మూలాలకు అనుగుణంగా జీవన విధానాలను పాటించడమే ప్రకృతిని పరిరక్షించినట్లవుతుందన్నారు. ప్రకృతి వైద్యులు డా. కేవై రాంచంద్ర మాట్లాడుతూ.. ప్రపంచంలో ఒక మనిషి ద్వారానే ప్రకృతి విధ్వంసమవుతుందన్నారు. వేడుకల్లో భాగంగా మానవ జీవన విధానంలో ప్రకృతి పాత్ర.. అనే అంశంపై రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. డా.యానాల ప్రభాకర్ రెడ్డి, ఆచార్య వి. సుబ్రహ్మణ్యం, ఎం.వాణి, ప్రకృతి వైద్యులు, యోగా గురువులు, విద్యార్థులు, పర్యావరణ వేత్తలు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో మారథాన్




కర్ణాటకలోని శ్రీకంటేశ్వర స్టేడియంలో కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో మారథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కెనరా బ్యాంక్ ఎండీ, సీఈవో కె.సత్యనారాయణ రాజు, నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ విజయ్ శ్రీరంగన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దెబాషిశ్ ముఖర్జీ, ఉన్నతాధికారులు అశోక్ చంద్ర, హర్దీప్‌సింగ్ అహ్లూవాలియా, భవేంద్రకుమార్ హాజరయ్యారు. మూడు విభాగాల్లో నిర్వహించిన 3కే, 5కే, 10కే మారథాన్‌లో విజేతలకు రూ.2లక్షలు, రూ.లక్ష చొప్పున అవార్డులను అందజేసినట్లు తెలిపారు. కాగా, మారథాన్‌లో సుమారు ఏడు వేల మంది పాల్గొన్నారు.

*- సిటీబ్యూరో, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ)*

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మేడ్చల్, నవంబర్ 19 : రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శనివారం రాత్రి జరిగింది. ఇన్‌స్పెక్టర్ నర్సింహ రెడ్డి కథనం ప్రకారం.. మేడ్చల్ చెక్‌పోస్టు- గండిమైసమ్మ మార్గంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి(60) శనివారం రాత్రి నడుచుకుంటూ వెళ్తుండగా.. సుతారిగూడ చెరువు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అతడు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు.. అతడిని సికింద్రాబాద్ గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

# జిల్లాలో రూ.50.96 కోట్ల నగదు సీజ్

**గ్రీవెన్స్ కమిటీ ద్వారా రూ. 40.14 కోట్లు అప్పగింత**

మేడ్చల్, నవంబర్19 (నమస్తే తెలంగాణ): ఎన్నికల నేపథ్యంలో మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన తనిఖీల్లో ఎన్నికల కోడ్ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు రూ. 50.96 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదుకు సంబంధించిన అన్ని పత్రాలు చూయించిన 347 కేసులకు సంబంధించి రూ.40.14 కోట్ల నగదును గ్రీవెన్స్ కమిటీ ద్వారా తిరిగి అప్పగించినట్లు వెల్లడించారు. అబ్కారీ శాఖ ఆధ్వర్యంలో లక్ష 90 వేల లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని, 979 మందిపై కేసులు నమోదు చేసినట్టు కలెక్టర్ గౌతమ్ వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి అధికారులు, పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టినట్టు తెలిపారు. ఎన్నికల నియమావళిని అనుసరించి రూ. 50 వేల కంటే ఎక్కువ నగదును తీసుకెళ్లరాదని, ఒక వేళ తీసుకెళ్లినా.. అందుకు సంబంధించి సరైన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు.

**జిల్లాలో ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే..**

జిల్లాలో శాసనసభ ఎన్నికలకు సంబంధించి.. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లయితే.. ప్రజలు ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా రూపొందించిన సీ- విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఎన్నికల సమయంలో డబ్బు, బహుమతులు, మద్యం పంపిణీ చేస్తున్న వారిపై, ప్రైవేట్ ఆస్తులపై పోస్టర్లు, ప్రచారం, ఓటర్లకు బెదిరింపులు, రాత్రి పది గంటల తర్వాత ప్రచారం చేస్తే వెంటనే సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. సీ-విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 243 కేసులు నమోదు కాగా.. వాటిని ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు పరిష్కరిస్తున్నారని తెలిపారు.